మన ప్రజా ప్రతినిధి

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :243 శుక్రవారం జూన్ 26 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# శ్రీకాళహస్తిలో వరుస చోరీల కేసు ఛేదన

- ఇద్దరు నిందితుల అరెస్ట్
- రూ.2 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం
- అలవాటుగా చోరీలకు పాల్పడుతున్న నేరస్థులుగా గుర్తింపు



తిరుపతి, జూన్ 25 (మనప్రజాప్రతినిధి): శ్రీకాళహస్తి పట్టణంలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను తిరుపతి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.2 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల నమోదైన పలు చోరీ కేసుల దర్యాప్తులో భాగంగా పోలీసులు ఈ విజయాన్ని సాధించారు. పోలీసుల కథనం ప్రకారం, శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో వరుసగా జరుగుతున్న చోరీలపై ప్రత్యేక దృష్టి సారించి నిఘా పెంచారు. సేకరించిన ఆధారాలు, సాంకేతిక సమాచారంతో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు పలు చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద 2

# అమరావతిలో 'ఎన్‌బీకే 112' చిత్ర ప్రారంభం

- ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టిన నారా లోకేష్, దుర్గేష్
- రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు
- అమరావతిలో చిత్ర నిర్మాణాలకు ప్రోత్సాహం



2

# తుంగభద్రకు కొత్త బలం...

- కొత్త గేట్లను ప్రజలకు అంకితం చేసిన మూడు రాష్ట్రాల నేతలు
- రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యమని స్పష్టం
- నీటి నిర్వహణలో కీలక ముందడుగు



2

# వైద్య రంగంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది



- అత్యాధునిక దంత ఆసుపత్రిని ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- వైద్య వృత్తి అత్యంత పవిత్రమని వ్యాఖ్య
- వైద్య హబ్‌గా తెలంగాణ ఎదుగుతోందని అభిప్రాయం

2

# ఖమ్మంలో నేషనల్ మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- వ్యాపార విస్తరణతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్య
- నగర ఆర్థికాభివృద్ధికి కొత్త ఊపు వస్తుందన్న ఆశాభావం



2

# స్థానికత హక్కులపై కవిత ఆందోళన



- హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని డిమాండ్
- గ్రూప్-1 నియామకాలపై తీవ్ర అభ్యంతరాలు
- నిరుద్యోగుల పక్షాన పోరాటం కొనసాగుతుందని స్పష్టం

కరీంనగర్, జూన్ 25 (మనప్రజా ప్రతినిధి): తెలంగాణ స్థానికత, ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన 'తెలంగాణ స్థానికత సవాళ్లు' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆమె స్థానికత, ఉద్యోగాలు, గ్రూప్-1 నియామకాలు, రాష్ట్రపతి ఉత్తర్వుల అమలు వంటి అంశాలపై విస్తృతంగా మాట్లాడారు. స్థానికత అంశంపై శతాబ్దాలుగా తెలంగాణ ప్రజలు అన్యాయం ఎదుర్కొంటున్నారని కవిత పేర్కొన్నారు. చారిత్రకంగా స్థానికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా స్థానిక యువతకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికతకు 2

# హరీష్ రావు అండతో యువకుడికి కొత్త జీవితం

- కృత్రిమ కాలు అందించి కుటుంబానికి భరోసా
- ప్రమాదంలో కాలు కోల్పోయిన రంజిత్‌కు సాయం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న హరీష్ రావు



సిద్దిపేట,జూన్ 25 (మనప్రజాప్రతినిధి): సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామానికి చెందిన యువకుడు రంజిత్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అండగా నిలిచారు. ప్రమాదంలో కాలు తీవ్రంగా దెబ్బతిని మంచానికే పరిమితమైన రంజిత్‌కు కృత్రిమ కాలు ఏర్పాటు చేసి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. ఈ సహాయం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కూడా కల్పించారు. వరుకొలు మల్లేశం, సాలవ్వ దంపతుల కుమారుడైన 20 ఏళ్ల రంజిత్ కొద్ది రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం కారణంగా కాలు దెబ్బతినడంతో సాధారణ జీవితానికి దూరమయ్యాడు. చదువులు, భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. కృత్రిమ కాలు అమర్చితేనే తిరిగి నడిచే అవకాశం ఉంటుందని వైద్యులు సూచించారు. అయితే దానికి సుమారు ఎనిమిది లక్షల రూపాయల ఖర్చు అవుతుందని చెప్పడంతో కుటుంబ సభ్యులు తీవ్ర 3

# రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

- అప్పులు, హామీలు, భూవ్యాపార రంగంపై ప్రశ్నల వర్షం
- మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోనే ప్రభుత్వం అంటూ ధీమా
- ప్రజా సంక్షేమం, కార్యకర్తల సంక్షేమం రెండింటికీ ప్రాధాన్యమని వ్యాఖ్య



హైదరాబాద్, జూన్ 25 (మనప్రాజాప్రతినిధి): బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కొత్త రాష్ట్రంగా తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినకుండా ఉండాలనే ఉద్దేశంతో గతంలో పాలనపై ఎక్కువ దృష్టి పెట్టామని, పార్టీ వ్యవహారాలపై అంతగా దృష్టి సారించలేకపోయామని 3

# శ్రీకాళహస్తిలో వరుస చోరీల కేసు ఛేదన

మెదటి పేజీ తరువాయి



నుంచి చోరీ చేసిన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని బాధితులకు తిరిగి అప్పగించే ప్రక్రియ చేపట్టారు. అరెస్టైన ఇద్దరు నిందితులు గతంలో కూడా పలు చోరీ కేసుల్లో ప్రమేయం ఉన్న అలవాటు నేరస్థులుగా పోలీసులు గుర్తించారు. వీరిపై ఇప్పటికే వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు.నేరాల నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని అధికారులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజల ఆస్తుల రక్షణకు పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కేసుకు సంబంధించి మరిన్ని వివరాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# తుంగభద్రకు కొత్త బలం...

మెదటి పేజీ తరువాయి



హొస్పేట్, జూన్ 25 (మనప్రజా ప్రతినిధి): దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన జలాశయాల్లో ఒకటైన తుంగభద్ర జలాశయానికి కొత్త ఊపిరి లభించింది. జలాశయంలో అమర్చిన 33 కొత్త గేట్లను గురువారం ప్రజలకు అంకితం చేశారు. కర్ణాటక ప్రభుత్వం, తుంగభద్ర మండలి, జలవనరుల శాఖ సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో కేంద్రం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలాశయ భద్రత, నీటి నిల్వ సామర్థ్య పెంపుపై అధికారులు వివరాలు వెల్లడించారు. గతంలో గేట్లకు సంబంధించిన సమస్యలు తలెత్తడంతో రైతులు, ప్రజల్లో ఆందోళన వ్యక్తమైంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కర్ణాటక ప్రభుత్వం అత్యవసర ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. పాత గేట్ల స్థానంలో కొత్త గేట్లను ఏర్పాటు చేయడం ద్వారా జలాశయ భద్రతను మరింత బలోపేతం చేసినట్లు అధికారులు తెలిపారు. నిర్ణీత గడువులోనే పనులను పూర్తి చేయడం విశేషంగా నిలిచిందని పేర్కొన్నారు.హొస్పేట్ సమీపంలోని జలాశయం 18వ గేటు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాల్గొన్నారు. మూడు రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు కూడా హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. జలాశయ అభివృద్ధికి పరస్పర సహకారం అవసరమని నేతలు అభిప్రాయపడ్డారు. తుంగభద్ర జలాశయం నీటిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల లక్షలాది ఎకరాల సాగు ఆధారపడి ఉంది. ప్రతి సంవత్సరం పంటల సాగు, తాగునీటి అవసరాల కోసం ఈ జలాశయం కీలక పాత్ర పోషిస్తోంది. అందువల్ల జలాశయ నిర్మాణ భద్రత, గేట్ల పనితీరు అత్యంత ప్రాధాన్య అంశాలుగా మారాయి. కొత్త గేట్ల ఏర్పాటు వల్ల నీటి నియంత్రణ మరింత సమర్థంగా సాగుతుందని నిపుణులు చెబుతున్నారు.రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని ఈ సందర్భంగా పలువురు నేతలు పేర్కొన్నారు. జలవనరుల సంరక్షణతో పాటు నీటి వినియోగంలో సమర్థత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో కూడా సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు. రాష్ట్రాల మధ్య సమన్వయం ద్వారా నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని అభిప్రాయపడ్డారు.కొత్త గేట్ల ప్రారంభంతో తుంగభద్ర జలాశయానికి మరింత బలం చేకూరిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వర్షాకాలం ప్రారంభమైన వేళ ఈ పనులు పూర్తికావడం రైతులకు ఊరటనిచ్చే అంశంగా మారింది. నీటి నిల్వ, విడుదల ప్రక్రియలు మరింత సురక్షితంగా నిర్వహించేందుకు ఇది దోహదపడనుంది. వ్యవసాయ రంగానికి బలమైన అండగా నిలిచే ఈ చర్య భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు అందిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్థానికత హక్కులపై కవిత ఆందోళన

మెదటి పేజీ తరువాయి



సంబంధించిన హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో పునర్విమర్శ పిటిషన్ దాఖలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే నిరుద్యోగులు, ఉద్యమకారులతో కలిసి తామే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల అసలు స్ఫూర్తిని న్యాయవ్యవస్థ పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. గ్రూప్-1 నియామకాల విషయంలో తెలంగాణ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. స్థానికులకు రావాల్సిన అవకాశాలను ఇతర రాష్ట్రాల అభ్యర్థులకు కల్పించారని విమర్శించారు. నియామక ప్రక్రియలో జరిగిన అంశాలను తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమీక్షిస్తామని తెలిపారు.తెలంగాణలో ఉద్యోగాలు, వనరులు, నీటి హక్కుల విషయంలో ప్రభుత్వం సరైన వైఖరి అవలంబించడం లేదని కవిత ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. యువత, నిరుద్యోగుల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిరుద్యోగులు, ఉద్యమకారులు, తెలంగాణ ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. స్థానికత హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రానున్న రోజుల్లో కార్యాచరణను మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు.

# అమరావతిలో 'ఎన్‌బీకే 112' చిత్ర ప్రారంభం

మెదటి పేజీ తరువాయి



అమరావతి, జూన్ 25 (మన ప్రజాప్రతినిధి): ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ఎన్‌బీకే 112' చిత్రం గురువారం అమరావతిలో ఘనంగా ప్రారంభమైంది. చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరై ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టారు. ప్రజా రాజధాని అమరావతిలో ఈ చిత్ర ప్రారంభోత్సవం జరగడం విశేషంగా నిలిచింది. సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. చిత్ర నిర్మాణాలకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను సినీ నిర్మాణాలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అమరావతిలో చిత్రీకరణలు, సినీ సంబంధిత పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వివరించారు. సినీ పరిశ్రమ ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పాటు లభిస్తుందని అన్నారు.'ఎన్‌బీకే 112' చిత్రంపై ఇప్పటికే సినీ అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. బాలకృష్ణ నటిస్తున్న ఈ చిత్రం భారీ స్థాయిలో రూపొందనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. కార్యక్రమంలో చిత్ర నిర్మాతలు, దర్శకుడు, సినీ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. చిత్రబృందం విజయవంతంగా చిత్రీకరణ పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అతిథులు ఆకాంక్షించారు

# వైద్య రంగంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జూన్ 25 (మనప్రజాప్రతినిధి): వైద్య రంగంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలోని నానక్‌రామ్ గూడలో ఏర్పాటు చేసిన ఏపీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించిన స్పీకర్, ఆధునిక పరికరాలు, ప్రత్యేక వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ఆసుపత్రి యాజమాన్యం కృషి చేయాలని సూచించారు.అనంతరం మాట్లాడుతూ వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని, ప్రజల ఆరోగ్య సంరక్షణలో వైద్యుల పాత్ర అమూల్యమని అన్నారు. సేవాభావంతో వైద్య సేవలు అందించడం ద్వారా సమాజానికి మేలు చేయవచ్చని పేర్కొన్నారు. తెలంగాణలో వైద్య రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని స్పీకర్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. దీనివల్ల ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు చికిత్స కోసం తెలంగాణకు వస్తున్నారని వివరించారు.అధునాతన వైద్య సేవలు, నిపుణులైన వైద్యులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా తెలంగాణ వైద్య హబ్‌గా ఎదుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్యం అందించడం అవసరమని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యం, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందాలని స్పీకర్ ఆకాంక్షించారు.

# ఖమ్మంలో నేషనల్ మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభం

మెదటి పేజీ తరువాయి



ఖమ్మం, జూన్ 25 (మనప్రజాప్రతినిధి): ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన నేషనల్ మార్ట్ సూపర్ మార్కెట్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన వాణిజ్య సంస్థ ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య రంగాల విస్తరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. కొత్త వ్యాపార సంస్థలు ఏర్పడడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొత్త పెట్టుబడులు, వాణిజ్య సంస్థలు రావడం సానుకూల పరిణామమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు స్థానిక వ్యాపార కార్యకలాపాలకు కూడా ఇవి దోహదపడతాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య రంగ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నేషనల్ మార్ట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంస్థ ఖమ్మం నగర అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు.

# హరీష్ రావు అండతో యువకుడికి కొత్త జీవితం




ఆందోళనకు గురయ్యారు. కూలీ పని చేసే తండ్రి, బీడీలు చేసే తల్లి అంత పెద్ద మొత్తాన్ని సమకూర్చలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సామల సునీత మధు కుటుంబ సభ్యులను హరీష్ రావు వద్దకు తీసుకెళ్లారు. సమస్యను పూర్తిగా విన్న హరీష్ రావు వెంటనే స్పందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించవద్దని, కృత్రిమ కాలు ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కేవలం 15 రోజుల్లోనే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో కృత్రిమ కాలును అందించారు. దీంతో రంజిత్ తిరిగి సాధారణ జీవితంలోకి అడుగుపెట్టే అవకాశం లభించింది. కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ హరీష్ అన్న తనకు కొత్త జీవితాన్ని ఇచ్చారని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటానని అన్నారు. తమ కుమారుడి భవిష్యత్తుపై ఆశలు కోల్పోయిన సమయంలో అండగా నిలిచిన హరీష్ రావును ఎప్పటికీ మరువలేమని తల్లిదండ్రులు భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు




పేర్కొన్నారు. అయితే రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆ తర్వాత ప్రజల సంక్షేమంతో పాటు పార్టీ కార్యకర్తల బాగోగులను కూడా సమానంగా చూసుకునే బాధ్యత తనదేనని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండున్నరేళ్లలో నాలుగు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసినా ప్రజలకు ఏమి ప్రయోజనం కలిగిందో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి అవసరమైన గోనె సంచులు లేకపోయినా, ఇతర కార్యక్రమాలకు మాత్రం సంచులు అందుబాటులో ఉండటం ఏమిటని విమర్శించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు వాటి గురించి ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితిపై కూడా కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూవ్యాపార రంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం ఆ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. దీనివల్ల ఉపాధి, పెట్టుబడులు, అనుబంధ రంగాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రైతుల సమస్యలు, ఎన్నికల హామీలు, భూవ్యాపార రంగం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమం



మనప్రజాప్రతినిధి//ఆర్ సీ:కుత్బుల్లాపూర్ జూన్ 25: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్ లో కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న (ఎస్ ఐ ఆర్) ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ ఉప కమిషనర్ వెంకటరమణ తో కలిసి ఓటు మ్యాపింగ్ నీ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్ఓ లు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అదేవిధంగా నకిలీ ఓట్లను తొలగించాలని కృషి చేయాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ బిఎల్వోల నుండి ఎమ్యునరేషన్ ఫామ్ను తీసుకొని తమ వివరాలను నమోదు చేసి ఓటు హక్కును పొందాలని అదేవిధంగా, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటు హక్కును పొందవచ్చు అని తెలియజేశారు, స్థానిక ఓటర్లు బిఎల్ఓ లకు సహకరిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు... ఈ కార్యక్రమంలో గాజులరామారం ఉప కమిషనర్ వెంకటరమణ బూత్ లెవెల్ ఆఫీసర్లు,కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, తోసిపు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వాలీబాల్ టోర్నమెంట్




మనప్రజాప్రతినిధి ఆర్ సీ కుత్బుల్లాపూర్ జూన్ 25: అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, యువతను క్రీడల వైపు ప్రోత్సహించి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 25 జూన్ 2026న, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నందు వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించబడింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు మరియు జీడిమెట్ల పరిధిలోని పౌరులు కలిపి మొత్తం 260 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పూర్తి సహకారం అందించారు. ముఖ్య అతిథులు బహుమతి ప్రదానం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్. కోటి రెడ్డి, డీసీపీ కుత్బుల్లాపూర్ విజేతలు మరియు రన్నరప్ జట్లకు బహుమతులు ప్రదానం చేశారుబాల గంగి రెడ్డి, ఏసీపీ కుత్బుల్లాపూర్ ఈ కార్యక్రమానికి హాజరై, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని క్రీడాకారులకు సందేశమిచ్చారు. జీడిమెట్ల ఎస్హెచ్ఓ శ్రీ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ "క్రీడలకు అవును, మాదకద్రవ్యాలకు కాదు అనే సందేశాన్ని వ్యాప్తి చేసేందుకే ఈ టోర్నమెంట్ నిర్వహించామని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, పాఠశాలలు, పౌరులకు కృతజ్ఞతలు తెలిపారు. జీడిమెట్ల సీ ఐ గడ్డం మల్లేష్ టోర్నమెంట్ ముగింపులో క్రీడాకారులందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

# జానకంపల్లి గ్రామంలో... రేణుక ఎల్లమ్మకు బోనాలు





మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ జిల్లా:-మెదక్ మండలం: గౌండ్ల రామా గౌడ్, గౌండ్ల ఎంకటి గౌడ్, గౌండ్ల అరవింద్ గౌడ్, గౌండ్ల నాగ గౌడ్, గౌండ్ల లింగ గౌడ్, గౌండ్ల రాజా గౌడ్, సర్పంచ్ నెల్లి నర్సింలు, ఉప సర్పంచ్ దివిటీ వెంకటేశం, మార్గం మల్లేశం, నెల్లిs రూప, గౌండ్ల మౌనిక, మార్గం లక్ష్మీ నర్సమ్మ, మార్గం బిక్షపతి, మార్గం సిద్ధి రాములు, గుడాల మంగమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల రేషనలైజేషన్‌ను తాత్కాలికంగా వాయిదా వేయాలి
## టీఈఏ జిల్లా అధ్యక్షుడు ఖాద్రీ



మనప్రజాప్రతినిధి/ రాజన్నసిరిసిల్ల జూన్,25: ప్రభుత్వ పాఠశాలల కుదింపు, ఉపాధ్యాయుల రేషనలైజేషన్ (సర్దుబాటు) ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీఈఏ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి, ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి తరుణంలో పాఠశాలల కుదింపు, రేషనలైజేషన్ వంటి చర్యలకు పూనుకోవడం సరికాదని హితవు పలికారు. ప్రస్తుతం పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ నడుస్తోందని, తల్లిదండ్రులు స్కూళ్ల ఎంపికలో ఉన్న ఇలాంటి సమయంలో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం తగదని, దీనివల్ల బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ఉచిత విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను వచ్చే నెలలో చేపట్టాలని కోరారు. జనగణన విధులు: రాబోయే ఫిబ్రవరిలో జరిగే జనగణన (సెన్సస్) రెండో ఫేజ్ విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల డిమాండ్లు: రాష్ట్ర ప్రభుత్వం తన హామీ మేరకు వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని (ఓ పి ఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే పీఆర్సీ ( పి ఆర్ సి) నివేదికను తెప్పించి, ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలిచి మెరుగైన ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని ఖాద్రీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయానికి విరాళం



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన మెదక్ జిల్లా చేగుంట జూన్ 25: చేగుంట మండలం వడియారం గ్రామం లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న పెద్దమ్మతల్లి దేవాలయానికి చందాయిపేట్ మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టి కార్యదర్శి బుడ్డ భాగ్యరాజ్,తన వంతు సహాయంగా 21,000/రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా రవాణాకు 300 కొత్త బస్సులు

**-రూ.127 కోట్లతో కొత్త బస్సుల సేవలకు శ్రీకారం**

**-ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలే లక్ష్యం**

**-కొత్త బస్సుల్లో ప్రయాణించిన ముఖ్యమంత్రి విజయ్**

5

# ఉద్యోగం ఇప్పిస్తానని మోసం
# ఆరు లక్షలు వసూలు....
# న్యాయం చేసి డబ్బులిప్పించాలని బాధితుల వేడుకోలు




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: అబ్రాడ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఆరు లక్షల వరకు వసూలు చేసి, ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు చేసుకోండంటూ బెదిరిస్తున్న సలీం అనే వ్యక్తిపై చర్యలు తీసుకుని డబ్బులు ఇప్పించాలని బాధితుడు సోందుమియా ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోందుమియా మాట్లాడుతూ ఖమ్మం దానవాయి గూడెంకు చెందిన ఇమామ్ కొడుకు సలీం కువైట్‌లో ఉద్యోగం చేస్తున్నాడని, తమకు తెలిసిన ఏజెన్సీకి డబ్బులు చెల్లిస్తే అబ్రాడ్ వెళ్లవచ్చని నమ్మబలికినట్లు తెలిపారు. తన అల్లుళ్లకు ఉద్యోగం వస్తుందనే ఆశతో సలీం చూపించిన కన్సల్టెన్సీ వారి ఖాతాకు తన సతీమణి పేరుతో ఎస్‌బిఐ బ్యాంక్ నుండి దఫాల వారీగా గబుదాబీ కమర్షియల్ బ్యాంక్ ఖాతా నెంబర్‌ఏ ఇ 3100300004994772080001కు ఇద్దరికి చొప్పున ఆరు లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఆరు నెలలైనా ఉద్యోగం ఇవ్వకపోవడంతో తమ డబ్బులు ఇవ్వాలని అడుగగా తనకు ఇవ్వలేదు, కన్సల్టెన్సీ వారిని అడగండి అంటూ బెదిరిస్తున్నాడని తెలిపారు. కన్సల్టెన్సీ వారిని అడుగగా తమకేం సంబంధం లేదని, సలీంను అడగాలని చెప్పినట్లు తెలిపారు. ఇటీవలనే సలీమ్ ఖమ్మం వచ్చాడని, తాము నిలదీయగా మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమను మోసం చేసిన సలీమ్‌తో పాటు అతని తండ్రి ఇమామ్‌పై చర్యలు తీసుకుని తమ డబ్బుల్ని తమకు ఇప్పించాలని వేడుకున్నాడు. లేకుంటే తనకు చావే గతి అని, తాను వడ్డీకి అప్పుతెచ్చి డబ్బులు ఇచ్చినట్లు వాపోయాడు. ఈ సమావేశంలో సోందుమియా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సమగ్ర ఓటరు జాబితా సమర్థవంతంగా నిర్వహించాలి
# కలెక్టర్ హైమావతి



మన ప్రజా ప్రతినిధి కొండపాక : మండల పరిధిలో ని దుద్దెడ గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల అందరికీ బీఎల్ఓలు జూన్ 25 నుంచి జులై 24వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని పేర్కొన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని తెలిపారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో అర్హులైన ఓటరు ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఒక చోట కాకుండా ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని తెలిపారు. జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. ఇంటింటి సర్వే సమయంలో బీఎల్‌వోలకు బీఎల్ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలోని ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీ ఎల్ ఓ లకు సహకరించి.. తమ వివరాలు, ఫారాలు అందించాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ మల్లికార్జున్, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు .

# కామ్రేడ్స్ అనిత, శిరిషాల సంతాప సభ




మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :పిఓడబ్ల్యూ(విముక్తి) మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా నాయకురాలు ఎం.పుణ్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం. 2026, జూన్-10 న నిజామాబాద్ జిల్లా, బోదన్ కు చెందిన పిఓడబ్ల్యూ (విముక్తి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకురాలిగా కొనసాగిన షాపురం అనితక్క మరియు ఆమే కుమార్తె, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారిణి కాకడి శిరిషాల అకాల మృతికి విప్లవ జోహార్లు తెలియజేశారు. 2026, జూన్-25, గురువారం రోజు, కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గల దళిత సంక్షేమ భవన్ లో పిఓడబ్ల్యూ(విముక్తి) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాయకురాలు మెరుగు పుణ్యవతి అధ్యక్షతన సంతాప సభను నిర్వహించారు. జూన్-22 నుండి 28 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో కామ్రేడ్స్ అనిత, శిరిషాల సంతాప సభలు, సమావేశాలు జరపండని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి షేక్ షావలి, ఆడజన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు ధనలక్ష్మి, కె.ఎన్.పి.హెచ్. ఎస్. రాష్ట్ర అధ్యక్షురాలు జి.పుష్ప, టియుజేఏసి మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు సన్వాల సుచరిత, పిఓడబ్ల్యూ (విముక్తి)సెంట్రల్ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు పి.సునీత, బి.లలిత, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ ఇనుప సురేష్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి టి.కాలేషా, సైయద్, సలీం, మోఇన్, సాబీర్, జర్నలిస్ట్ కొన్నెవేణు, యమునా గౌడ్, శ్రీనివాస్ అశోక్, వెంకన్నతదితరులు పాల్గొని, ప్రసంగించారు. తల్లి కూతుర్ల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని గుర్తుచేశారు. షాపురం అనితక్క గుండెపోటుకు గురై అకాల మరణానికి గురైన మూడు రోజులకు ఆమే కుమార్తె అయిన కాకడి శిరిషా తొమ్మిది నెలలు నిండిన గర్భవతని అన్నారు. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన శిరిషా, తన కన్నతల్లే తన కడుపున పుట్టిందని సంబరపన రెండు రోజులకే లోబీపితో మూర్ఛకు గురై మరణించడం తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. ప్రజా ఉద్యమాలకు, వర్గపోరాటాలకు బాసటగా నిలిచిన తల్లి, కూతుర్ల మృతి, విప్లవ ప్రతిఘటనోద్యమాలకు పూడ్చని లోటు అని పేర్కొన్నారు. వారి అకాల మృతికి తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ అనిత సాయుధ విప్లవ కారిణిగా, ప్రజా సంఘ నాయకురాలిగా అనేక ప్రజా ఉద్యమాల్లో, వర్గ పోరాటాల్లో చురుకుగా కొనసాగిందని, చిన్ననాటి నుండే తల్లిదండ్రుల అడుగు జాడల్లో అరుణోదయ ప్రజా కళాకారిణిగా సభలు, సమావేశాల్లో శిరిషా పాల్గొనేదని గుర్తుచేశారు. తల్లి, కూతురు ఇద్దరు కూడ నిజామాబాద్ ప్రాంతంలో బీడి కార్మిక, రైతు, ఇతర ప్రజా సమస్యలపైన

# చంద్రంపేటలో 'ఇందిరమ్మ ఇల్లు' భూమి పూజ
# పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు



మనప్రజాప్రతినిధి రాజన్నసిరిసిల్ల, జూన్, 25:సిరిసిల్ల పట్టణ పరిధిలోని 12వ వార్డు చంద్రంపేటలో లబ్ధిదారురాలు దూలం దేవేంద్ర (భర్త హనుమండ్లు) 'ఇందిరమ్మ ఇల్లు' నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు తన చేతుల మీదుగా భూమి పూజను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లే లేని పేదవాడు ఉండకూడదనే ఉదాత్తమైన ఆశయంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతామని భరోసా ఇచ్చారుసిరిసిల్ల నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది. రెండో విడత: మరో 2,000 ఇళ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పదేళ్ల పాలనలో సొంత స్థలాలు ఉన్నవారికి కూడా ఇల్లు మంజూరు చేసిన దాఖలాలు లేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇళ్ల మంజూరుతో ప్రజల కళ్లల్లో ఆనందాన్ని నింపిందని గుర్తుచేశారు. ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని స్పష్టం చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొలనూరి రమాదేవి, గుడిసెట్టి బాలరాజు, అబ్బగోని లచ్చయ్య, కొలకని ఎల్లయ్య, కొలకాని దశరథం, లక్ష్మీనారాయణ, కత్తెరపాక సంతోష్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:మహిళ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల హాల్‌లో జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరై, యువత సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల బానిసత్వానికి దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండి యోగా, ధ్యానం, క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించగా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ జీవిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ వెంకటయ్య, ఎక్సైజ్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, మెడికల్, నర్సింగ్ మరియు ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కారాగారం, ఖమ్మంలో అవగాహన కార్యక్రమం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కారాగారం, ఖమ్మంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ఏసీపీ రమణమూర్తి , అర్బన్ సి.ఐ భానుప్రకాష్ హాజరై ఖైదీలను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కారాగార సిబ్బంది మరియు ఖైదీలతో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీధర్ జైలర్ సక్రూ , డిప్యూటీ జైలర్ హనుమంతరావు డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కండె వెంకటేశ్వర రావు పాల్గొని ఖైదీలకు అవగాహన కల్పించారు. జిల్లా కారాగారంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కారాగార అధికారులు, సిబ్బంది మరియు ఖైదీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు టౌన్ ఏసీపీ రమణమూర్తి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. జూన్ 26 న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలులో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో టౌన్ ఏసీపీ పాల్గొని మాట్లాడుతూ..ఖైదీలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, దుష్పరిణామాలు వాటి నుంచి విముక్తి పొందే మార్గాలపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. జైలు జీవితం నుండి బయటపడిన తర్వాత వారు ఆరోగ్యకరమైన, నేరరహిత జీవితాన్ని గడపడానికి కౌన్సెలింగ్ అవసరమన్నారు. ముఖ్యంగా చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు తప్పవని

# పి ఆర్ సి ప్రకటించి, వెంటనే అమలు చేయాలి
## తపస్ రాష్ట్ర అధ్యక్షులు వాడ్నాల రాజశేఖర్




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట:మెదక్ పట్టణం లోని సత్య సాయి మందిరంలో నిర్వహించిన తపస్ అభ్యాస వర్గ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ కార్డుల సంబంధించిన విధివిధానాలు వెంటనే ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వకుండా వారి జీతాల నుండి 1.5 శాతం తీసుకోవడం సరైంది కాదని, వెంటనే పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, పిఆర్సిని ప్రకటించి, వెంటనే అమలు చేయాలని, జీవో 317 ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలి అని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, మోడల్ స్కూల్, కేజీబీవీ, రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జాల సిద్దూ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుబాషి భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, రంగా రెడ్డి, వెంకట స్వామి, జిల్లా కోశాధికారి మంగ నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు శేఖర్, శ్రీధర్ రెడ్డి, మాధవ రెడ్డి , జిల్లా, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

# ఎం ఎస్ ఎన్, పరిశ్రమలో కార్మికుడు మృతి



మన ప్రజప్రతినిధి తెలుగు దీన పత్రిక మెదక్ జిల్లా శంకరంపేట్ /చేగుంట జూన్ 25,: చిన్న శంకరంపేట్ మండలం, చందంపేట్ పరిదిలోని ఎంఎస్ఎన్ పరిశ్రమలో ఘనపూర్ మండలం, బ్యాతోల్ తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఆవుసుల బ్రహ్మం (50) పరిశ్రమలో ఫిల్టర్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు, రోజు మాదిరిగా గురువారం రోజు ఉదయం 6 గంటలకు డ్యూటీ కి వచ్చి విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెనొప్పి వచ్చింది, వెంటనే అంబులెన్స్ లో చేగుంటలోని గణేష్ ఆస్పత్రికి తరలించారు, అప్పటికే చనిపోయినట్లు డాక్టర్ లు ధ్రువీకరించారు, విషయం తెలుసుకున్న కుటుంబీకులు పరిశ్రమ వద్ద వచ్చి ఆందోళనకు దిగారు, వెంటనే సమాచారం అందుకున్న శంకరంపేట ఎస్ ఐ శివానంద్, ఇరు వర్గాలతో మాట్లాడి శాంతింప చేశారు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలు కలిగించారు.

# బంజారా రిజర్వేషన్ స్వర్ణోత్సవ బస్సు యాత్ర ప్రారంభం

**◆గాంధీ భవన్‌లో జెండా ఊపి ప్రారంభించిన మహేష్ కుమార్ గౌడ్**

**◆ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబాటు**

**◆పెద్దఎత్తున పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు**




హైదరాబాద్, జూన్ 25 (మనప్రజాప్రతినిధి): బంజారా సమాజానికి రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర గురువారం గాంధీ భవన్‌లో ప్రారంభమైంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు. బంజారా సమాజ అభ్యున్నతిలో రిజర్వేషన్ల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఆదివాసీ వర్గాలకు అవకాశాలు కల్పించడంలో రిజర్వేషన్లు ముఖ్యమైన సాధనంగా నిలిచాయని వివరించారు. ఈ చారిత్రక నిర్ణయానికి ఐదు దశాబ్దాలు పూర్తవడం ప్రత్యేక సందర్భంగా అభివర్ణించారు. యాత్ర ప్రారంభ




కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఎస్టీ విభాగం జాతీయ అధ్యక్షుడు విక్రాంత్ భూరియా, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు వేమ్ నరేందర్ రెడ్డి, బలరాం నాయక్ పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు శంకర్ నాయక్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ఆదివాసీ సమాజ సంక్షేమం, హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఈ యాత్ర కొనసాగనున్నట్లు వెల్లడించారు. ఆదివాసీ వర్గాల సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంలో యాత్ర దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు బాలు నాయక్, రాందాస్ నాయక్, మురళీ నాయక్, ట్రైకార్ సంస్థ అధ్యక్షుడు బెల్లయ్య నాయక్, మాజీ శాసన మండలి సభ్యుడు రాములు నాయక్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఆదివాసీ నాయకులు, కార్యకర్తలు హాజరై యాత్రకు మద్దతు తెలిపారు. బంజారా రిజర్వేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా చేపట్టిన ఈ బస్సు యాత్ర ఆదివాసీ సమాజ చరిత్ర, హక్కులు, అభివృద్ధి అంశాలను ప్రజల్లో మరింతగా చర్చకు తీసుకురానుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజ అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించనున్నట్లు




# తడి, పొడి చెత్త పై అవగాహన




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం చేగుంట మండలంలోని చందాయిపేట్ గ్రామపంచాయతీ ఆవరణలో తడి,పొడి చెత్త, సానిటరీ, హానికరం సేకరణపై పంచాయతీ సెక్రటరీ కృష్ణ,ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు, గ్రామ మహిళలకు,చెత్త బుట్టలను పట్టుకొని ఇళ్లలో ఉన్న తడి, పొడి చెత్తను, అలాగే ఇళ్లల్లో ఉన్న సానిటరీ, హానికరం చెత్తను, ఇళ్లలోనే వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్లలో వేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, వార్డ్ సభ్యులు ,విఓఏ స్వామి,కవిత, వివో లీడర్లు, ఆశ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుపై దాడిని ఖండిస్తున్నాం



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట:దళిత జర్నలిస్టుపై దాడిని ఖండిస్తున్నాం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి అన్నారు, ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ, మసాయిపేట్ మండలంలో అక్రమంగా మట్టి మాఫియా దందాపై ఒక పరిశోధత్మక కథనాన్ని, జర్నలిస్ట్ మహేందర్ ఒక పత్రిక లో కథనం రాశాడు,ఈ కథనం తో మట్టి మాఫియాకు అడ్డు వస్తున్నాడని, తీవ్ర అగ్రహానికి లోనై నిందితుడు,జర్నలిస్ట్ మహేందర్ పై కక్ష పెంచుకొని ఈ నెల 21వ తేదీన అసభ్య పదజాలంతో కులం తక్కువ అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు, రాత్రి సమయంలో మసాయిపేట్ లోని శేరి పంజాబీ ధాబా వద్ద జర్నలిస్ట్ మహేందర్ ఉండగా నిందితుడు, తనతో పాటు సుమారు 15 మంది అనుచరులను వెంట పెట్టుకొని వచ్చి, ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు,బాధితుడు ఎస్సి సామజిక వర్గనీకి చెందినవాడు అనీ తెలిసి కూడా దాడి చేసి,నిన్ను వాహనం టైర్ కింద వేసి చంపుతానని బెదిరించినట్లు భాధితుడు తెలిపాడు.. దాడి చేసిన నిందితులను అరెస్ట్ చెయ్యాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి మాదిగ,బక్క బలేష్ , బక్క నరేష్ , శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ఫైనాన్స్, పాత కక్షల నేపథ్యంలో యువకుడి దారుణ హత్య
## 9 మంది నిందితుల అరెస్ట్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 25,ఆటో ఫైనాన్స్ వివాదం, పెళ్లి గొడవల నేపథ్యంలో శంకరంపేట్ (ఆర్) మండలం సూరారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ యాట శ్రీధర్ (22)ను ఉద్దేశ పూర్వకంగా ఆటోతో ఢీకొట్టి అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘోర హత్యకు పాల్పడిన తొమ్మిది మంది నిందితులను పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మృతుడి తల్లి యాట శ్యామల ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. గతంలో ఆటో ఈఎంఐల విషయంలో నిందితురాలు తుపాకుల శోభతో ఏర్పడిన వివాదం, అలాగే ప్రధాన నిందితుడు రణబోయిన ప్రభు (ఏూ-1) రెండో వివాహం విషయంలో శ్రీధర్ అమ్మాయి కుటుంబానికి మద్దతుగా నిలిచాడనే పాత కక్షలను మనసులో పెట్టుకొని నిందితులు ఈ ఘాతుకానికి ఒడిగట్టారు.ఈ నెల 22న శ్రీధర్ తన మేనల్లుడు ప్రభాకర్‌తో కలిసి బైక్‌పై వెళ్తుండగా, మక్కరాజ్‌పేట బ్రిడ్జ్ సమీపంలో నిందితులందరూ కలిసి వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. శ్రీధర్ భయంతో బైక్‌ను ఆపకుండా వేగంగా ముందుకు వెళ్లడంతో, నిందితులు రెండు ఆటోల్లో వారిని తీవ్రంగా వెంబడించారు. అనంతసాగర్ గ్రామ బస్ స్టాప్ సమీపంలోని శివాజీ విగ్రహం వద్దకు రాగానే, ప్రధాన నిందితుడు ప్రభు తాను నడుపుతున్న బజాజ్ ఆటోతో శ్రీధర్ బైక్‌ను వెనుక నుండి అతివేగంగా, ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శ్రీధర్ బైక్ పైనుంచి గాల్లోకి ఎగిరిపడి, అక్కడే ఉన్న సిమెంట్ దిమ్మెకు తల బలంగా గుద్దుకోవడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బైక్ వెనుక కూర్చున్న ప్రభాకర్ తీవ్ర గాయాలతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.మృతుడి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. తూప్రాన్ డీఎస్పీ జె.నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో రామాయంపేట సీఐ బి. సైదా, చేగుంట ఎస్ఐ చైతన్య రెడ్డి, నార్సింగ్ ఎస్ఐ సృజన, రామాయంపేట ఎస్సై బాలరాజు, మరియు సిబ్బందితో కలిసి దర్యాప్తును ముమ్మరం చేసి నిందితులను పట్టుకున్నారు. నిందితుల నుంచి నేరానికి ఉపయోగించిన రెండు ఆటోలు, 9 స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అత్యంత వేగంగా ఈ కేసును ఛేదించి నిందితులను కోర్టు ముందు ప్రవేశపెట్టిన రామాయంపేట సర్కిల్ పోలీస్ బృందాన్ని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు,ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజా రవాణాకు 300 కొత్త బస్సులు

**తరువాయి భాగం** చెన్నై, జూన్ 25 (మనప్రజాప్రతినిధి): తమిళనాడు ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. రవాణా శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన 300 కొత్త బస్సులను ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ గురువారం ప్రజలకు అంకితం చేశారు. సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జెండా ఊపి బస్సుల సేవలను ప్రారంభించారు. ప్రభుత్వ రవాణా సంస్థల కోసం రూ.127 కోట్ల 21 లక్షల వ్యయంతో ఈ బస్సులను కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కొత్త బస్సుల రాకతో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నాయి.ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి విజయ్ స్వయంగా నగర రవాణా సంస్థకు చెందిన 29ఏ మార్గంలోని కొత్త బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికులతో కలిసి కొంత దూరం ప్రయాణిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజా రవాణా సేవలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదనే సందేశాన్ని ఈ సందర్భంగా ఇచ్చారు. రాష్ట్రంలో పాత బస్సుల స్థానంలో దశలవారీగా కొత్త వాహనాలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం